www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -272 మంగళవారం 05 జనవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు బెయిల్ నిరాకరణ





**2020 ఢిల్లీ అల్లర్ల కుట్ర కేసులో ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌కు చుక్కెదురు**

**వీరిద్దరి బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన సుప్రీంకోర్టు**

**ప్రాథమిక ఆధారాలున్నాయని, ఉపా చట్టం నిబంధనలు వర్తిస్తాయని వెల్లడి**

**ఇదే కేసులో ఐదేళ్లుగా జైలులో ఉన్న మరో ఆరుగురు నిందితులకు బెయిల్ మంజూరు**

న్యూఢిల్లీ,**జనవరి: 5ప్రజావినికిడి,**
2020లో దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అల్లర్ల వెనుక భారీ కుట్ర ఉందన్న ఆరోపణలతో నమోదైన కేసులో విద్యార్థి నేతలు ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు సుప్రీంకోర్టులో చ్చుదురైంది. వీరిద్దరూ దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. అయితే, ఇదే కేసులో ఐదేళ్లకు పైగా జైలులో




# జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం

## గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలలో సీఎం చంద్రబాబు

**రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి**

**ప్రపంచవ్యాప్తంగా 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వ్యాఖ్య**

**తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ చాటిచెప్పారని కొనియాడిన సీఎం**

**గుంటూరుజనవరి: 5ప్రజావినికిడి,**
మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక అని, ప్రపంచంతో పోటీ పడేందుకు ఆంగ్లం అవసరమే అయినప్పటికీ మాతృభాషను విస్మరిస్తే మన ఉనికినే కోల్పోయినట్లు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటన చేశారు. గుంటూరులోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరంలో మూడు రోజులుగా జరుగుతున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు వేడుకల్లో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "సంక్రాంతి కంటే ముందు వచ్చిన పండుగ ఈ ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు పేరును ఈ వేదికకు పెట్టడం చాలా సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. మిగతా 2లో...



## నా పంచాయతీ ఆత్మగౌరవం కోసమే



### వ్యక్తిగా వెళుతున్నా..శక్తిగా తిరిగి వస్తా

**బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు**

**ప్రశ్నిస్తే..కారణం లేకుండా బయటకు పంపారు**

**హరీష్ రావు అవినీతికి అంతు లేదు**

**సిద్దిపేట తదితర కలెక్టరేట్లు ఒక్క వానకే కూలాయి**

**కింది నాయకులు దురాగతాలను పట్టించుకోని కెసిఆర్**

**ఇదే నాచివరి ప్రసంగం అంటూ మండలిలో భావోద్వేగంతో కన్నీరు**

**కొత్త రాజకీయ వేదిక రాబోతోందంటూ పార్టీపై కవిత వెల్లడి**

హైదరాబాద్,**జనవరి: 5ప్రజావినికిడి,**
బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌పై కక్షతో బిజెపి నన్ను జైలులో పెట్టించిందని ఆరోపించారు. శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత.. సంచలన కామెంట్స్ చేశారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 3న ఛైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశానని తెలిపారు. సోమవారం నాడు తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

### ప్రభుత్వ పటిషన్ కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం



న్యూఢిల్లీ,**జనవరి: 5ప్రజావినికిడి,**
ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో తెలంగాణ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు.మిగతా 2లో...

## దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

**శబరిమల బంగారం మాయం కేసులో సుప్రీం వ్యాఖ్య**

న్యూఢిలీ**జనవరి: 5ప్రజావినికిడి,**
శబరిమల బంగారం తాపడాల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేవుడినీ వదిలిపెట్టలేదంటూ ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్ పిటిషన్‌ను కొట్టివేసింది. కనీసం దేవుడు, ఆలయం జోలికివెళ్లకుండా ఉండాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో శంకర్‌దాస్ కూడా బాధ్యులేనని పేర్కొంది. మిగతా 2లో...



## ఓఎన్‌జిఎసి పైపులైన్‌లో గ్యాస్ లీక్

### భారీగా ఎగిసిపడ్డ మంటలు

### -అప్రమత్తం అయిన అధికారులు

అంబేడ్కర్ కోనసీమ,**జనవరి: 5ప్రజావినికిడి,**
మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ పైపులైన్ నుంచి గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగసిపడ్డాయి. గ్యాస్ గాలిలోకి ఎగజిమ్మడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది చూసి గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీక్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించారు.



## 'పోలవరం-నల్లమల'ను అడ్డుకుంటాం

**గోదావరి ట్రిబ్యునల్ నిబంధనలను ఉల్లంఘించిన ఏపీ**

**అనుమతులివ్వరాదని వివిధ కేంద్ర విభాగాలకు లేఖలు**

**హరీశ్‌రావు లేఖను సీడబ్ల్యూసీ ఆమోదించలేదు**

**ఈనెల 12న సుప్రీంకు స్వయంగా హాజరవుతా**

**: నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్**జనవరి: 5ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్‌ను అడ్డుకుంటా మని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తేల్చిచెప్పారు. సోమవారం శాసనసభ ఆవరణలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలు ముమ్మాటికి గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ (జీడబ్ల్యూడీటీ)1980 అవార్డ్‌తో పాటు అంతరాష్ట్ర జల నిబంధనలను ఉల్లంఘించడ మేనని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ సీడబ్ల్యూసీ అంతర్గత సమాచారం కోసం పంపినది మాత్రమేనని పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్ర జల హక్కులపై ప్రజల్లో గందరగోళం సష్టించేందుకుమిగతా 2లో...



## మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి

**ఉచిత బస్సుతో మహిళలకు దక్కిన భరోసా**

**ప్రతి మహిళను సభ్యురాలుగా చేర్చాలన్నదే లక్ష్యం**

**ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం వడ్డీలేని రుణాలు**

**అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సీతక్క సమాధానం**



హైదరాబాద**జనవరి: 5ప్రజావినికిడి,**:మహిళా సాధికారతకు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నామన్నారు.



## ఐనవోలు బ్రహ్మోత్సవాలకు సిఎంకు ఆహ్వానం

హైదరాబాద్,**జనవరి: 5ప్రజావినికిడి,)**:ఐనవోలు మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. సిఎంను సోమవారం కలిసిన మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఆహ్వానపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఐనవోలు పూజారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించారు.

# శంషాబాద్ లో నూతన గృహ నిర్మాణాలకు మీటర్లు మంజూరు చేయాలి.

## ఇప్పటికైనా స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం..

**రాజేంద్రనగర్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి హెచ్చరిక..**





**ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 05,**పురపాలక పరిధిలో నూతనంగా నిర్మించే గృహాలకు విద్యుత్ అధికారులు మీటర్లు ఇవ్వడం లేదని అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందన లేదని టిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ ఇన్చార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో సోమవారం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచెర్ల శ్రీనివాస్,కొనమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద గృహ నిర్మాణాలకు మీటర్లు మంజూరు చేయాలంటూపెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి విచ్చేసి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ,గత ఆరు నెలలుగా శంషాబాద్ పురపాలక పరిధిలో నూతన విద్యుత్ కనెక్షన్లు అధికారులు మంజూరు చేయడం లేదని ఆరోపించారు.ఈ విషయంపై పలుమార్లు అధికారులకు విన్నవించిన సరైన సమాధానం చెప్పడం లేదని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను తీర్చడంలో ప్రభుత్వ అధికారులు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే స్థానిక శంషాబాద్ ప్రజలతో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు,రాచమల్ల జయసింహ, భూరుకుంట సతీష్, ప్రదీప్ రెడ్డి,బుచ్చిరెడ్డి, నరేందర్ పరమేశ్వరి, వెంకట్ రెడ్డి,చక్రధర్ రెడ్డి,పవిత్ర సాగర్, మురళి గౌడ్,రమేష్ రాథోడ్,వీరాచారి, శ్రీకాంత్ యాదవ్, అర్జున్,చరణ్,రమేష్, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# దేశం కోసం ధర్మం కోసం పోరాడే ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్

## కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్






**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జనవరి 05,**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ 44వ రాష్ట్ర మహాసభలు శంషాబాద్ నగరంలో మూడవరోజు భాగంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శంషాబాద్ నగరంలో నిర్వహించుకుంటున్న 44 వ రాష్ట్ర మహాసభలలో జనమంచి గౌరీ శంకర్ యువ పురస్కార్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినకేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివరులు బండి సంజయ్ కుమార్ ని నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి కి కార్యకర్తలతో ఘన స్వాగతం పలుకుతూ సన్మానించడం జరిగింది అనంతరం ఇరువురు కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా శ్రీ బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ జనమంచి గౌరీ శంకర్ యువపురస్కార్ అవార్డు గ్రహీత అయినటువంటి భీమనపల్లి శ్రీకాంత్ గారికి జ్ఞాపికతో సత్కరించి 50,000 వేల రూపాయలు బహుమతి ప్రధానం చేశారు.అనంతరం మాట్లాడుతూ ఈ దేశం కోసం ధర్మం కోసం ప్రాణత్యాగలకైనా వెనకాడని నిరంతరం శ్రమించి పోరాడే కార్యకర్తలు విద్యార్థి పరిషత్ కార్యకర్తలని అన్నారు.ఈ దేశంలో ఆర్టికల్ 370 రద్దు చేయాలని విద్యార్థి పరిషత్ అనేక ఉద్యమాలు కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు.ఆర్టికల్ 370 రద్దు చేయడానికి ముఖ్య పాత్ర పోషించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో పని చేస్తూ దేశ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని అందరికీ సేవాభావం ఇప్పటినుంచే అలవాటు కావాలని తెలియజేశారు. తదనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి బండి సంజయ్ సమరూప్ నిర్వహించి నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ విద్యారంగ సమస్యలపై రాష్ట్రంలో విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పరిధిలోని బిజెపి ముఖ్య నాయకులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు
కార్యకర్తలు అఖిలభారత సంఘటన మంత్రి బాలకృష్ణ జీ,దక్షిణ క్షేత్ర సంఘటన కార్యదర్శి చెరుకే శివకుమార్ జీ,ప్రాంత ప్రముఖ్ మాసాడి బాబురావు,ప్రాంత సంఘటన విష్ణువర్ధన్ జి,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రావుల కృష్ణ,రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు , గ్రేటర్ హైదరాబాద్ ప్రముఖ్ రామకృష్ణ , హైదరాబాద్ సంఘటన మంత్రి రాజశేఖర్ జీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందాడి శ్రీరామ్ శంషాబాద్ విభాగ్ సంఘటన మంత్రి మల్లికార్జున్ జీ,శంషాబాద్ విభగ్ కన్వినర్ కళ్లెం సూర్య ప్రకాశ్ జిల్లా కన్వీనర్ పవన్,విద్యార్థుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో అబ్బురపరిచిన మ్యాచ్ పాయింట్ క్రీడాకారిణి కేయ కోసరాజు







**ప్రజావినికిడి,(హైదరాబాద్):ప్రతినిధిజనవరి,5** నమెరిహ్ సురోటో మెమోరియల్ తెలంగాణ ఓపెన్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2026 లో మ్యాచ్ పాయింట్ క్రీడాకారిణి కేయ కోసరాజు అద్భుతమైన ఆటతో గోల్డ్ మెడల్ సాదించింది. అండర్13 గర్ల్స సింగిల్స్ విభాగంలో కేయా కొసరాజు అందరి మీద ఆధిపత్యం చూపిస్తూ అత్యంత మెరుగైన ఆటతో అబ్బురపరిచింది.ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో గోపిచంద్ అకాడమీ క్రీడాకారిణి అధ్యా రెడ్డి మీద 9/15,15/12,15/06 తో గెలిచి అద్భుతమైన ఆటతీరుతోఆకట్టుకుంది.క్వార్టర్ ఫైనల్ మాచ్ లో వేధిత రెడ్డి కాటుకూరి మీద 15/08,15/13 స్కోర్ తో గెలిచింది.సెమి ఫైనల్ లో పేన్నెరు మాన్విత మీద 15/08 15/08 స్కోర్ తో గెలిచింది.ఫైనల్స్ లో మాధాలస సాయి కొమెరల్లి మీద 09/15 స్కోర్ తో మొదటి సెట్ చేజార్చుకుని కూడా వరుస సెట్లలో లో 15/08,15/11 స్కోర్ తో గెలిచి మొదటి స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా విజేతలకు ఎ జోన్ అకాడెమీ వారు ట్రోఫీ,సర్టిఫికెట్, నగదు బహుమతి బహుకరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఇంటర్నేషనల్ ప్లేయర్స్ అశ్విని పొన్నప్ప,సుమిత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేయా కొసరాజు ని మ్యాచ్ పాయింట్ చైర్మన్, హెడ్ కోచ్ వేణు ముప్పాల భవిష్యత్తు లో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.వేణు ముప్పాల మాట్లాడుతూ,రోజుకి 6 నుండి 8 గంటలు ప్రాక్టీస్ చేస్తూ సరైన నిద్ర, పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు.మ్యాచ్ పాయింట్ కోచ్ లు విక్రమ్,శివ,యశ్వంత్, ప్రకాష్,రమేష్, సిద్ధారెడ్డి కేయా కొసరాజుని ప్రత్యేకంగా అభినందించారు.

## అనాధ పిల్లలకు అండగా గ్లోబల్ హెచ్ ఆర్ ఫెడరేషన్




**ప్రజావినికిడి,(రంగారెడ్డి):జనవరి 5,** గ్లోబల్ హెచ్ ఆర్ ఫెడరేషన్ సంస్థ వినూత్న సేవా కార్యక్రమాన్నీ చేపట్టింది.అబ్దుల్లాపూర్ మెట్ లోని బాచరంలోని ఫ్రెండ్స్ ఫౌండేషన్ లోని అనాధ పిల్లలకు బుక్స్ స్టేషనరీ గ్రాసరి వస్తువులు టాబ్లెట్స్ బట్టలు ఆట వస్తువులు పంపిణీ చేసి సేవాభావాన్ని చాటుకున్నారు.కార్న్ జి ఇన్ఫోటెక్,డిలిజెంట్,ఐ ఆర్ఎస్ఎం,హై రైస్ పివిఆర్ మిడోస్ వంటి పలు కార్పొరేట్ కంపెనీల భాగస్వామ్యంతో సీఎస్ ఆర్ నిధులతో అనాధ పిల్లలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని గ్లోబల్ హెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ రోహిత్ పేర్కొన్నారు.ప్రతి ఒక్క కార్పొరేట్ సంస్థను ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామి చేయాలనేదే గ్లోబల్ హెచ్ ఆర్ ఫెడరేషన్ సంస్థ ప్రధాన ఉద్దేశమని రోహిత్ వ్యక్తం చేశారు.
ఈనెల 31న హైదరాబాద్ లో నిర్వహించబోయే గ్లోబల్ హెచ్ ఆర్ కన్వెక్షన్ సీసన్ 2 కు కార్పొరేట్ సంస్థల హెచ్ ఆర్ లు అందరూ పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మని,శైలజ,హారిక,యోగిత పలువురు పాల్గొన్నారు.

## కె ఎన్ పి ట్రస్ట్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**కె ఎన్ పి ఎటర్నల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ శ్రీ నల్ల మాణిక్ రావు హైకోర్టు అడ్వకేట్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ,గిరిజన వికలాంగుల శాఖ మంత్రి శ్రీ అడ్లురి లక్ష్మణ్ కుమార్,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆరెపల్లి రాజేందర్ ఎంఐఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగీతం రాజలింగం తో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది.ఈ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ఫ్రీ గా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ మరియు ప్లేస్మెంట్ అవకాశాలు కల్పించడం ఈ ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం దీనికి ఈ సందర్భంగా మంత్రివర్యులతో పాటు మందకృష్ణ మాదిగ డాక్టర్ ఆరెపల్లి రాజేందర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగీతం రాజలింగం మిత్రులందరు వారి పూర్తి సహకారం అందిస్తామన్నారు. పేద విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ శ్రీ నల్ల మాణిక్యరావు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## అలరించిన ఏఎస్టీ సూపర్ సింగర్స్ గ్రాండ్ ఫినాలే




**ప్రజావినికిడి, (హైదరాబాద్):** అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఆధ్వర్యంలో రాజేశ్ కార్పొరేషన్ సహకారంతో నిర్వహించిన ఏఎస్టీ సూపర్ సింగర్ గ్రాండ్ ఫినాలే వేదికపై యువత నుంచి పెద్దల వరకూ సమాజ బంధువులు తమ గాన ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. జూనియర్ విభాగంలో రోహన్ అగ్రవాల్, సీనియర్ విభాగంలో విశ్వనాథ్ అగ్రవాల్ తమ మధుర స్వరాలతో మంత్ర ముగ్ధులను చేస్తూ ప్రథమ స్థానాన్ని సాధించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారిని ప్రోత్సహించేందుకు సమాజ బంధువులు కుటుంబాలతో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సోమవారం నిర్వహించిన సూపర్ సింగర్ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం మహారాజా అగ్రసేన్ జీ పూజా అర్చనతో ప్రారంభమైంది. ఫైనలిస్టులుగా కనక్ పిట్టి, ప్రశాంత్ దేవ్ గుప్తా,రోహన్ అగ్రవాల్,సందీప్ కుమార్ అగ్రవాల్, వికాస్ అగ్రవాల్, అమిత్ కుమార్ అగ్రవాల్,అనూప్ కుమార్ అగ్రవాల్, అశోక్ బంసల్,దీపక్ అగ్రవాల్,మాణికలాల్ అగ్రవాల్,నిధీష్ సింగల్,శిఖా అగ్రవాల్, ఉమేష్ కుమార్ అగ్రవాల్,విశాల్ అగ్రవాల్,విశ్వనాథ్ అగ్రవాల్ తమ ప్రదర్శనలతో ప్రేక్షకుల మనసులను దోచుకున్నారు.పాల్గొన్నవారు రెండు రౌండ్లలో తమ గాన ప్రతిభను ప్రదర్శించారు.న్యాయ నిర్ణేతలుగా వీణ మ్యూజిక్ చైర్మన్ కె.సి. మాలూ,ప్రసిద్ధ ఘజల్ గాయకుడు శరద్ గుప్తా,ప్రముఖ గాయని అపూర్వా గురు హాజరయ్యారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేతుల మీదుగా సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డుల పంపిణీ..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు వైదేహినగర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో వైదేహి నగర్ నార్త్ నందు జరిగిన సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ కార్డు అనేది 60 ఏళ్లు పైబడిన వారికి ప్రభుత్వ పథకాలు,ఆరోగ్య సంరక్షణ రాయితీలు,ప్రయాణ తగ్గింపులు (బస్సులు,రైళ్లు), బ్యాంకుల్లో ఎఫ్ డిలపై అధిక వడ్డీ,ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రాధాన్యత సేవలు వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది.ఇది వయస్సు గుర్తింపుకు అధికారిక రుజువుగా పనిచేస్తుంది.ఆధార్ కార్డుకు ప్రత్యామ్నాయంగా కూడా ఉపయోగపడుతుంది అని అన్నారు.దాదాపు 150 మంది సీనియర్ సిటీజన్లకు గుర్తింపు కార్డులు అందజేశారు.అలాగే నూతన సంవత్సర క్యాలెండర్ కూడా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు,కార్యదర్శి రాజేందర్ రెడ్డి,అసోసియేషన్ సభ్యులు జే.ఎల్.నారాయణ,నాగరాజు,శ్రీనివాస్,ఉపేందర్,రామనాథరెడ్డి,వెంకట నరసింహారెడ్డి,కృష్ణ,వేణుగోపాల్,ప్రభాకర్ రావు,మూర్తి,నరసింహం,కోటేశ్వరయ్య,చక్రధర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,సీతామెహర్ నాగ్ మరియు వైదేహి నగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. రామకృష్ణ,కార్యదర్శి పి.వెంకయ్య,ఉపాధ్యక్షులు ఏ.వేణుగోపాల్,కోశాధికారి ప్రకాష్ బాబు సభ్యులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కదిలి వచ్చిన కళా పీఠం..

# కనువిందు చేసిన కమనీయ గీతం..

- విజయవాడలో పాటకు ప్రాణం పోసిన కళాకారులు..
- కిక్కిరిసిన ప్రేక్షకుల మధ్య దుమ్మురేపిన ఎస్.ఎస్.కేపి టీం..
- పాటల పూదోటలలో విహరించిన ప్రేక్షకులు..
- ముఖ్య అతిథిగా సినీ నటుడు టార్జాన్..
- టార్జాన్ ను ఘనంగా సత్కరించిన కళాపీఠం నిర్వాహకులు..
- విశిష్ట అతిథులుగా ఎం.డి ఖాదర్ గోరీ, డాక్టర్ కాలేశా వలి
- పాట పాటకు అభినందనల వెల్లువ..
- ఆడిటోరియంలో జనాల చిందులు..
- కళాపీఠం తొమ్మిదవ వార్షికోత్సవం అదుర్స్..













**ప్రజావినికిడి,(విజయవాడ):** చక్కనైన సాహిత్యానికి ప్రాణం పోసే కవి బ్రహ్మలకు..ఆ పాటకు తమ బాణీలతో జీవం పోసే సంగీత బ్రహ్మలకు మన తెలుగునాట కొదువే లేదు..అద్భుతమైన గాయకులు ఆలపించి మురిపించిన ఆ పాటలు నేటికీ మన హృదయాలలో ఒలికిస్తున్నాయి తేనెల తేటలు..అలాంటి పాటల పరిమళాలను మరోసారి ప్రేక్షక లోకానికి గుర్తు చేస్తూ వర్తమాన గాయకులు చేసిన పాటల సందడి క్రిక్కిరిసిన ప్రేక్షకుల చేత కరతాళ ధ్వనులు చేయించింది.సుమారు 6 గంటల పాటు మురిపించి మైమరపించింది. హైదరాబాద్ విజయవాడలకు చెందిన శ్రీ సరస్వతి కళా పీఠం 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడలోని హనుమంతరాయ గ్రంథలయంలో గల ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేసింది. ‹ఈలపాట›లో పేరుగాంచిన మధుర గాయని రోజా, వేణుగోపాల్,కొమ్మినేని రత్నకుమారి,కే రమణి హరి,కళా పీఠం ముఖ్య సలహాదారు జర్నలిస్ట్ కేపీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సినీ నటుడు లక్ష్మనారాయణ ( టార్జాన్) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.విశిష్ట అతిథిగా ఆల్ ఇండియా కృష్ణ మహేష్ ప్రజాసేన అధ్యక్షడు ఎండి ఖాదర్ గోరి, ప్రముఖ ఆర్థోసర్జన్ కాలేశావలి పాల్గొన్న ఈ కార్యక్రమం తెలుగు పాటల తోటలో ప్రేక్షకులను విహరింపజేసింది.

### పాటల పరవశంలో..

ఒకవైపు వర్తమాన గాయకులు.. మరోవైపు పెద్ద ఎత్తున హాజరైన ప్రేక్షకులు సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా రాత్రి 10 గంటల వరకు పరవశించిపోయారు. గాయకులు ఎండి ఖాజా పాషా (పి), ఉదయ్ భాస్కర్, మోహన్,బిఎం కుమార్,మైనపాటి ప్రసాద్,క్రాంతి, సుదర్శన్,మహిళా గాయనీమణులు ఈలపాట రోజా,రత్న కుమారి,రమణి, సుధారాణి,విష్ణుప్రియ, లక్ష్మ నాయుడు తమ పాటలతో అలరించారు.క్రిమినల్ చిత్రంలోని తెలుసా మనసా ఉదయ భాస్కర్ విష్ణు ప్రియ ఆలపించిన గీతం ప్రేక్షకుల మన్ననలు పొందింది. రత్నకుమారి ఉదయ భాస్కర్ పాడిన మధుర మురళి హృదయ రవళి పాట ఆకట్టుకుంది. వేటగాడు చిత్రంలోని కొండమీద చందమామ.. మాయాబజార్ లోని లాహిరి లాహిరి లాహిరిలో..నువ్వే కావాలి చిత్రంలోని కళ్ళలోకి కళ్ళు పెట్టి చూడవెందుకు.. ఆరాధన చిత్రంలోని నా మది నిన్ను పిలిచింది గానమై పాట,రౌడీ ధర్బర్ చిత్రంలోని అందాల ఓ పూలరెమ్మ.. స్వయంవరం చిత్రంలోని ఆకాశం ఎందుకో పచ్చ పడ్డది.. యువరాజు చిత్రంలోని ఎవరో చెప్పారు చిన్నప్పుడు.. సూత్రధారులు చిత్రంలోని యాలేలో రామలా ఉయ్యాల, అదేవిధంగా శాంతినివాసం చిత్రంలోని పాట, స్వయంవరం చిత్రంలోని ఆకాశం ఎందుకో పచ్చ పడ్డది జర్నలిస్ట్ కేపీ విష్ణ ప్రియ పాడిన పాట, సుదర్శన్ ప్రసాద్ జర్నలిస్ట్ కేపీ పాడిన కామెడీ గీతం అయ్యయ్యో చేతుల డబ్బులు పోయెనే చివర్లో ఆసక్తి రేత్తించింది.శశివదనే, ఘల్లు ఘల్లుమంటూ, పంట చేలు పాలకంకి నవ్వింది ఎన్నో పాటలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకొని వారి చేత కరతాళత్వనులు చేయించాయి.
వడ్డేది,కొప్పురపు ఉమా,
పాటలు సాగినంత సేపు ప్రేక్షకులు కరతాల ధ్వనులు చేస్తూ మురిసిపోయారు. జర్నలిస్టు కేపీ విష్ణ ప్రియ పాడిన వహవా నీ యవ్వనం పాటకు ఆడిటోరియంలో ప్రేక్షకులు చిందులు వేశారు.గాయకులను ప్రోత్సహించారు. ఎప్పుడు ఏ పాటల కార్యక్రమం పెట్టిన తమదైన ముద్ర వేసే కళా పీఠం ఈసారి కూడా కళాకారులను తమదైన శైలిలో మెరిపించింది.. చూడడానికి వచ్చిన ప్రేక్షకులను మురిపించి మైమరపించింది.

### ప్రతిపాట వీనులవిందు..
#### సినీ నటుడు టార్జాన్

శ్రీ సరస్వతి కళాపీఠంతో ఏడాదికాలంగా తనకు అనుబంధం ఉందని, ప్రతి పాట వీనుల విందుగా పంచామృతంగా ప్రేక్షకులకు అందిస్తూ గొప్ప పేరు తెచ్చుకుంటున్నారని సినీ నటుడు టార్జాన్ అభినందించారు. దర్శకుడు రాంగోపాల్ వర్మ ఈ విజయవాడ వాసి కావడం,ఆయన ద్వారానే నేను తెలుగు తెరకు శివ సినిమా ద్వారా పరిచయం కావడం అదృష్టం అన్నారు.అలాంటి విజయవాడలో ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయనను నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు. జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ, చిన్నతనం నుంచి సంగీతం అంటే తనకు ప్రాణమని,తన పాటలను జనాల్లోకి తీసుకువెళ్లేందుకు నాకు దొరికిన ఒక చక్కని వేదిక సరస్వతి కళా పీఠం అని అన్నారు. భవిష్యత్తులోనూ చక్కనైన పాటలతో సంస్థ ప్రతిష్టను నిలబెట్టేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఆల్ ఇండియా కృష్ణ మహేష్ ప్రజాసేన రాష్ట్ర అధ్యక్షడు ఎండి ఖాదర్ గోరి మాట్లాడుతూ సినిమా పాట ప్రతి ఒక్కరికి హృదయాన్ని కలిగిస్తుందని, అలాంటి పాటకు ప్రాణం పోస్తున్న కళాకారులందరూ అభినందనీయులని పేర్కొన్నారు.సరస్వతి కళా పీఠానికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రముఖ సిద్ధాంతి ప్రసూన రామన్, కళాపోషకురాలు పరుచూరి విజయలక్ష్మ, కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలు డేవిడ్ రాజు,వీరభద్రరావు, కృష్ణాజి,సుబ్రహ్మణ్య శాస్త్రి,వడ్డేది రామకృష్ణ,కొప్పురపు ఉమా,బలరాం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.











# నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులకు సన్మానం



**అనంతగిరి: జనవరి: 5ప్రజావినికిడి,**
గొండ్రియాల గ్రామంలో అనంతగిరి మండల వ్యాప్తంగా ఇటీవల ఎన్నికైన బిఆర్ఎస్ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాల అభివృద్ధి దిశగా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఘనంగా జరిగింది... ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి వివిధ గ్రామాల నూతనగా ఎన్నికైన సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుద

# బంగ్లాలో ఆగని హిందువుల హత్య

## మరో యువకుడిని కాల్చి చంపిన దుండగులు

**ఢాకా, జనవరి: 5ప్రజావినికిడి,** బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై హత్యాకాండలు ఆగడం లేదు. సోమవారం సాయంత్రం 5ప్రాంతంలో అందరూ చూస్తుండగానే మరో హిందూ యువకుడిపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతను అక్కడికక్కడే మృతిచెందగా, దుండగులు పరారయ్యారు. బంగ్లాదేశ్‌లోని జస్సోర్ జిల్లా కేశబ్పూర్ ఉపజిల్లా వార్డు నెంబర్-17లోని కొపలియా బజార్‌లో ఈ దారుణం చోటు చేసుకుంది. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. మృతుని కేశబ్పూర్ ఉపజిల్లాలోని అరువా గ్రామానికి చెందిన రాణాప్రతాప్ (45)గా గుర్తించారు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, మార్కెట్‌కు వచ్చిన రాణాప్రతాప్‌పై గుర్తుతెలియని దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సమాచారం తెలిసిన మణిరాంపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోనికి తెచ్చారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం కోసం పంపామని, నిందితుల కోసం గాలిస్తున్నామని ఆఫీసర్ ఇన్‌చార్జి రజివుల్లా ఖాన్ తెలిపారు. కొద్దికాలంగా దేశవ్యాప్తంగా పలు చోట్ల నిరసనలు, ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ తరహా హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం గత మూడు వారాల్లో ఇది ఐదవది.

------

# సభను తప్పుదోవ పట్టించిన సీఎం

## స్పీకర్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు

హైదరాబాద్, **జనవరి: 5ప్రజావినికిడి,** సీఎం రేవంత్‌రెడ్డిపై భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. నదీ జలాలపై చర్చ సమయంలో సభను తప్పుదోవ పట్టించారని పేర్కొంటూ సభాహక్కుల ఉల్లంఘన కింద ఫిర్యాదు చేశారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశం మినిట్స్, రాయలసీమ ఎత్తిపోతల పనుల నిలిపివేత, కృష్ణా జలాల్లో తాత్కాలిక ఒప్పందంపై సీఎం రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పీకర్ సూచన మేరకు ఎమ్మెల్యేలు శాసనసభ కార్యదర్శికి నోటీసులు అందజేశారు.

----------------

# సాహితీ ఇన్‌ఫ్రాటెక్ మోసం 3వేల కోట్లు

## ప్రీ లాంచ్ పేరుతో ప్రజలకు కుచ్చుటోపి

హైదరాబాద్, **జనవరి: 5ప్రజావినికిడి,** రియల్ ఎస్టేట్ పేరిట భారీ మోసానికి పాల్పడ్డ సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు నాలుగేళ్ల విచారణ అనంతరం మొత్తం రూ. 3000 కోట్ల రూపాయల స్కామ్‌గా దీనిని తేల్చారు. ప్రీ లాంచ్ ఆఫర్' పేరుతో అతి తక్కువ ధరకు ఎ÷-లాట్లు, ఎ÷-లాట్లు ఇస్తామంటూ వేలాది మంది కస్టమర్ల నుంచి డబ్బులు వసూలు చేసి మోసం చేశారు సాహితీ యాజమాన్యం. ఈ కేసులో మొత్తం 64 కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా అమీన్‌పూర్‌లోని శర్వాణి ఎలైట్ ప్రాజెక్ట్‌కు సంబంధించి 17 కేసులు ఉన్నాయి. ఈ 17 కేసుల్లో రూ. 500 కోట్లు పైగా వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. కంపెనీ యాజమాన్యంలోని సాహితీ లక్ష్మీనారాయణ వసూలు చేసిన డబ్బులను సొంత ప్రయోజనాలకు ఉపయోగించారని ఆరోపణలు ఉన్నాయి. మొత్తం 13 మంది నిందితులపై అభియోగాలు నమోదు చేసిన అఅ÷ూ టీం, పలు కేసుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఈ స్కాం వల్ల వేలాది మంది మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయాయి. బాధితులు గతంలో ధర్నాలు, నిరసనలు చేశారు. పోలీసుల విచారణ కొనసాగుతోంది. మిగతా కేసుల్లోనూ త్వరలో ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని అధికారులు తెలిపారు.

----------------

# వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు

## 480 టీఎంసీలకు మించి వాడుకునేందుకు ఏపీ ప్రయత్నం

## సుప్రీంలో తెలంగాణ వాదనలు

న్యూఢిల్లీ, **జనవరి: 5ప్రజావినికిడి,** గోదావరిలో వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు పెట్టాలని ఏపీ ప్రయత్నిస్తోందని సుప్రీంకోర్టులో తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ నిర్మిస్తున్న పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు కేసు విచారణ సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం లోని ధర్మాసనం ఎదుట జరిగింది. తెలంగాణ తరఫున సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. నల్లమల సాగర్ ద్వారా గోదావరి జలాల్లో అవార్డు ప్రకారం కేటాయించిన 480 టీఎంసీలకు మించి వాడుకునేందుకు ఏపీ ప్రయత్నిస్తోందన్నారు. వరద జలాల పేరుతో నీటిని తరలించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 200 టీఎంసీలు తరలించేందుకు ఏపీ ప్రయత్నిస్తు న్నదని చెప్పారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని, అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. వరద జలాలు అనేది ఎక్కడా లేదని అన్నారు. ముఖ్యంగా గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నీటి వాటాకు ఈ ప్రాజెక్టు వల్ల ముప్పు పొంచి ఉందన్నారు. కేంద్ర జల సంఘం ఇచ్చిన ఆదేశాలను కూడా ఏపీ పట్టించుకోవడం లేదు అని సింఘ్వీ వాదించారు. ఈ ప్రాజెక్టుపై తక్షణమే స్టే ఇవ్వాలని కోరారు. ఏపీ తరఫున ముకుల్ రోహిత్గీ వాదనలు వినిపిస్తూ.. ఈ ప్రాజెక్టు ఇంకాప్రాథమిక దశలోనే ఉందని, కేవలం డీపీఆర్, సర్వేల కోసం మాత్రమే టెండర్లు పిలుస్తున్నా మని ఆయన స్పష్టం చేశారు.

# నూతన సి.సి కెమెరాలను నాగోల్ సీఐ మక్బూల్ జానీ తో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్





**ప్రజావినికిడి,(నాగోల్):**
నాగోల్ డివిజన్ పరిధిలోని కేతన అవెన్యూ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీలో ప్రజల భద్రత, శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కార్పొరేటర్ మరో కీలక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. కార్పొరేటర్ సొంత నిధులతో సుమారు రూ. 1 లక్ష 80 వేలవ్యయంతో ఏర్పాటు చేసిన నూతన సి.సి కెమెరాలను నాగోల్ సీఐ మక్బూల్ జానీ తో కలిసి ప్రారంభించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్‌ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఒక్క సి.సి కెమెరా వంద మంది పోలీసులతో సమానం. నేరాలను నియంత్రించడంలో, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో సి.సి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రజలు నిశ్చింతగా జీవించే వాతావరణం కల్పించడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. నాగోల్ డివిజన్‌లో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని, అవసరమైన ప్రతి కాలనీలో దశలవారీగా సి.సి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల రక్షణకు అన్ని విధాలా సహకరిస్తామని స్పష్టం చేశారు. సి.సి కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలపై నిఘా మరింత పటిష్టమవుతుందని, ఏవైనా అనుమానాస్పద ఘటనలు జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకునేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి సి.సి కెమెరాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ కేతన అవెన్యూ కాలనీ వాసులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజల భద్రత విషయంలో తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీ వాసులు కార్పొరేటర్ కుకృతజ్ఞతలు తెలియజేశారు.

# ముగ్గుల పోటీ విజేతలకు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి బహుమతుల అందజేత





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** సోమవారంరోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వీరాంజనేయ కాలనీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు కాలనీలో నిర్వహించడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ ముగ్గుల పోటీలలో విజేతలకు కార్పొరేటర్ సొంత ఖర్చులతో బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రామయ్య, జాయింట్ సెక్రెటరీ రెహమాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాదర్ బాషా, ట్రెజరర్ శివ శంకరయ్య, కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, రమేష్, అనిల్ కుమార్, సాయి శ్రీ వాత్సవ్, ఫణీంద్ర మరియు నిర్వహణ జడ్జిలు శకుంతల, ప్రవీణ, విజయలక్ష్మి, విజేతలు వెంకట రాధా, మహేశ్వరి, పూజ తదితరులు ఉన్నారు.

# కుటుంబ కలహాలతో దంపతుల ఆత్మహత్య

హైదరాబాద్, **జనవరి: 5ప్రజావినికిడి,** కుటుంబ కలహాలు రెండు నిండు ప్రాణాలను బలితీసుకున్నాయి. భార్యాభర్త వేర్వేరు ప్రాంతాల్లో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా ఐలాపూర్ చిన్న తండాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లాకు చెందిన లాల్ శేఖర్ (32) తన భార్య అనూషతో కలిసి రెండేళ్లుగా ఐలాపూర్ చిన్న తండాలో దోబీ పని చేసుకుంటూ ఉండేవారు. ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఆదివారం కూడా భార్యాభర్త మధ్య గొడవ జరిగింది. దీంతో అనూష సమీపంలో ఉండే తల్లిగారింటికి వెళ్లిపోయింది. సోమవారం తన పుట్టింట్లోనే ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న భర్త లాల్ శేఖర్ వెళ్లి తలుపు పగలగొట్టి వెళ్లి చూడగా అప్పటికే ఆమె ప్రాణాలు విడిచింది. దీంతో తనకు ఏం జరుగుతుందోనని ఆందోళనతో తానుండే ఇంటికి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. లాల్ శేఖర్, అనూష మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వీరారెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం...

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**జనవరి: 5ప్రజావినికిడి,** అనంతగిరి మండలం త్రిపురారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టిముక్కల వీరారెడ్డి ఇటీవల మృతి చెందడం పట్ల పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ త్రిపురారం గ్రామంలో వీరారెడ్డి నివాసానికి వెళ్లి, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్ట సమయంలో ధైర్యం కోల్పోకుండా ఉండాలని భరోసా ఇచ్చారు. గొట్టిముక్కల వీరారెడ్డి పార్టీ కోసం, గ్రామాభివృద్ధి కోసం చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని బొల్లం మల్లయ్య యాదవ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబానికి పార్టీ తరఫున అండగా ఉంటామని తెలిపారు... ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**రైతుల ఖాతాల్లో 9 వేల 300 కోట్ల రూపాయలు జమ**

**వైసీపీ దళారీ వ్యవస్థతో రైతులకు అనేక ఇబ్బందులు**

**పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**



అమరావతి, **జనవరి: 5ప్రజావినికిడి,**
రాష్ట్ర వ్యాప్తంగా ఎవరూ ఊహించని విధంగా ఈరోజు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధాన్యం కొనుగోలు జరుగుతోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అన్నది ఓ చరిత్ర అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటిది ఏనాడూ జరగలేదని తెలిపారు. ఈరోజు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వం దళారీ వ్యవస్థను పెట్టి రైతులను అనేక ఇబ్బందులు పెట్టిందని ఈరోజుకీ రైతులు చెబుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డి నేర్చుకోవాలని హితవుపలికారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతాంగం సంక్రాంతి, ఉగాది కూడా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని పండగలను రాష్ట్రంలో రైతులు సంతోషంగా జరుపుకుంటున్నారన్నారు. గతంలో 6 నెలలు, 9 నెలల వరకు రైతులకు పేమెంట్లు చేసేవారు కాదని.. రైతుల ప్రభుత్వం మాదని అబద్దాలు చెప్పుకుంటూ పరిపాలించారని వ్యాఖ్యలు చేశారు. పరిపాలన చేతకాక వ్యవస్థను దుర్మార్గంగా వారి స్వలాభం కోసం ఉపయోగించు కున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఖరీఫ్‌లో 9 వేల 300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లోపే జమచేశామని చెప్పారు. ఇది ఎవరు ఊహించిన విధంగా చేశామని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఒక భద్రత ఒక నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం కలిగించిందన్నారు. రైతులు ధైర్యంగా ప్రభుత్వానికి ధాన్యాన్ని అమ్ముకోగలం అనే నమ్మకాన్ని కూటమి ప్రభుత్వంలో కల్పించామని తెలిపారు. రైస్ మిల్లర్స్ ఎవరైనా పొరపాట్లు చేస్తే ఖచ్చితంగా వారి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైనా ఆరు నెలలలోపు రైతాంగానికి డబ్బులు వేశారా అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు చేసి బకాయిలు వదిలేసి వెళ్ళిపోయే వారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి చేసిన బకాయిలు 16 వందల 74 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం వచ్చాక రైతాంగానికి బకాయిలు తీర్చిందని తెలిపారు.

# అమెరికా దాడితో 40మంది పౌరుల మృతి

## విద్యుత్ వ్యవస్థ తో పలుచోట్ల అంధకారం -వెనెజువెలా అధికార వర్గాలు వెల్లడి



వాషింగ్టన్,**జనవరి: 5ప్రజావినికిడి,**
వెనెజువెలాపై అమెరికా సైన్యం చేసిన దాడిలో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా వెనెజువెలాకు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. మృతుల్లో సైనికులతో పాటు సాధారణ పౌరులు కూడా ఉన్నారని చెప్పారు. వెనెజువెలాపై భారీ దాడి అనంతరం అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నట్లుగా పేర్కొన్నారు. కాగా, వెనెజువెలాపై చేసిన దాడిలో తమవైపు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. కేవలం కొద్దిమంది మాత్రమే గాయపడ్డారని తెలిపారు. ఇది అత్యంత సంక్లిష్టమైన ఆపరేషన్ అని పేర్కొన్నారు. మనవైపు ప్రాణనష్టం లేకుండా ఇంత పెద్ద ఆపరేషన్ పూర్తి కావడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. ఈ దాడిలో అనేక విమానాలు, హెలికాప్టర్లు, ఫైటర్ జెట్లు పాల్గొన్నాయని వెల్లడించారు. సాధారణంగా చొరబడలేని ప్రాంతాల్లోకి ప్రవేశించి, ఈ క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించామని చెప్పారు. వెనెజువెలా ప్రజలకు స్వేచ్ఛ కల్పించడమే అమెరికా లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు.వెనెజువెలా దేశంపై దాడి చేసి అధ్యక్షుడు నికొలస్ మదురో, అతని భార్య సిలియా ఎ÷-లోరస్‌ను అగ్రరాజ్యం అమెరికా బందీగా పట్టుకుని న్యూయార్క్ నగరానికి తీసుకుపోయిన క్రమంలో ఆ దేశ రాజధాని కారకాస్, పొరుగున ఉన్న నగరాల్లో తీవ్ర భయం, ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఆహారం కోసం పెద్దయెత్తున ప్రజలు బారులు తీరారు. పలు చోట్ల అంధకారం అలముకుంది. ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్న భయంతో చాలామంది ఇండ్లకే పరిమితమై పోయారు. చాలా సూపర్‌మార్కెట్లు మూతపడ్డాయి. తెరిచి ఉంచిన చిన్నచిన్న దుకాణాల వద్ద 500-600 మంది బారులు తీరారు. ముఖ్యంగా ముందు జాగ్రత్తగా బ్రెడ్ దుకాణాల వద్ద జనం పెద్దయెత్తున చేరుకున్నారు. అలాగే మందుల షాపుల వద్ద కూడా ప్రజలు ఎక్కువగా కన్పించారు. ఔషధాలతో పాటు అక్కడ అమ్మే కేన్డ్ ఫుడ్‌ను వారు కొనుగోలు చేయడం కన్పించింది. ప్రజలు తమ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల చార్జింగ్ కోసం ఎగబడ్డారు. కాగా, అక్కడ స్వల్ప సంఖ్యలో ఉన్న భారతీయ కమ్యూనిటీ కోసం భారత ఎంబసీ ఒక వాట్సాప్ గ్రూప్‌ను సృష్టించింది. దాని ద్వారా భారతీయులకు ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలు అందజేస్తున్నది. మెరికా దాడుల్లో పవర్ గ్రిడ్స్ దెబ్బ తినడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్తు లేక అంధకారం అలముకుంది. కమ్యూనికేషన్ వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అమెరికా దళాలు కారకాస్ ఎయిర్‌పోర్టుపై కూడా దాడి చేయడంతో రాజధాని నుంచి 100 కి.మీ వరకు ఎలాంటి వైమానిక ప్రయాణ సౌకర్యం లేకుండా పోయిందని భారత సంతతికి చెందిన సునీల్ మల్హోత్రా అనే స్థానికుడు తెలిపారు. ప్రజలు ఆహారం కోసం అల్లాడుతున్నారని, షాపుల వద్ద పెద్దపెద్ద క్యూలు ఏర్పడ్డాయని, పౌరుల్లో భయం, అనిశ్చితి, ఆందోళన నెలకొందని చెప్పారు. ప్యూర్టో ట్యూయనా వద్ద అధిక నష్టం వాటిల్లిందన్నారు.
కాగా, విద్యుత్తు స్తంభాల నుంచి అక్రమంగా వైర్లను లాగి కొందరు ఫోన్లకు చార్జింగ్ చేసే వ్యాపారం ప్రారంభించారు. ప్రస్తుత పరిస్థితులపై స్థానిక సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ప్రజలకు ఎలాంటి ప్రకటనలు, సూచనలు చేయలేదు. అధికారులు కూడా పూర్తి అనిశ్చితి పరిస్థితుల్లో ఉన్నారు. అయితే అక్కడక్కడ పోలీసులు పరిస్థితులను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పౌరులు బయటకు రావడానికే భయపడుతున్నారని మల్హోత్రా తెలిపారు.

# అమెరికా మేరీల్యాండ్‌లో తెలుగు యువతి దారుణ హత్య

**మాజీ ప్రియుడు నివాసంలోనే నిఖితా రావు గొడిశాల మృతదేహం**

**దర్యాప్తు చేపట్టిన పోలీసులు..**

**భారత్ ఎంబసీకి సమాచారం**





న్యూఢిల్లీ,**జనవరి: 5ప్రజావినికిడి,**
అమెరికాలోని మేరీల్యాండ్‌లో తెలుగు యువతి దారుణ హత్యకు గురైంది. హోవర్డ్ కౌంటీలోని ఎలికాట్ సిటీకి చెందిన తన మాజీ ప్రియుడు అర్జున్ శర్మ నివాసంలోనే నిఖితా రావు గొడిశాల (27) అనుమానాస్పదంగా మృతిచెంది కనిపించింది. కత్తిపోట్లతో అతని అపార్ట్‌మెంట్‌లో విగతజీవిగా పడి ఉండగా పోలీసులు కనుగొన్నారు. అయితే అంతకుముందే అమె మాజీ బాయ్‌ఫ్రెండ్ దేశం విడిచి పారిపోయాడు. దానికంటే ముందు నిఖిత కనిపించడం లేదని అతనే పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం.నిఖిత కనిపించడం లేదని జనవరి 2వ తేదీన అర్జున్ శర్మ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చివరిసారిగా తనను తన అపార్ట్‌మెంట్‌లో డిసెంబర్ 31వ తేదీన సాయంత్రం చూశాడనని వెల్లడించారు. ఈ మేరకు సెర్చ్ వారెంట్ జారీ చేసిన అధికారులు.. అర్జున్ ఉండే అపార్ట్‌మెంట్‌లో జనవరి 3వ తేదీన సోదాలు నిర్వహించారు. అప్పుడే కత్తిపోట్లతో నిఖిత మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 7 గంటల తర్వాత నిఖితను అర్జున్ చంపేసి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో అర్జున్ కోసం ఆరా తీయగా.. జనవరి 2వ తేదీ సాయంత్రమే భారత్‌కు వెళ్లిపోయినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అతడే నిఖితను హత్య చేసి దేశం విడిచి పారిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు.
అర్జున్ శర్మపై ఫస్ట్ డిగ్రీ, సెకండ్ డిగ్రీ మర్డ్ కేసుల కింద అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు హోవర్డ్ కౌంటీ పోలీసులు తెలిపారు. ఇండియాకు పారిపోయిన అర్జున్‌ను గుర్తించేందుకు ఫెడరల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల సాయం తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నిఖిత హత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని.. దర్యాప్తు కొనసాగుతున్నట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై భారత దౌత్య కార్యాలయం స్పందించింది. నిఖిత కుటుంబసభ్యులతో సంప్రదింపులు కొనసాగిస్తున్నామని.. అవనసరమైన అన్ని దౌత్య
సహాయాలను అందిస్తామని వెల్లడించింది. స్థానిక అధికారులతో కూడా నిరంతరం ఫాలో అప్‌లో ఉన్నట్లు తెలిపింది. కాగా, నిఖిత కుటుంబ మూలాలు సికింద్రాబాద్‌లో ఉన్నట్లుగా ఆమె సోషల్‌మీడియా ఖాతాల ఆధారంగా తెలుస్తోంది. కానీ ఆమె భారత్‌లో ఏప్రాంతానికి చెందిన యువతి అన్నది మాత్రం కచ్చితంగా అధికారులు ప్రకటించలేదు.

# ఏపీ వర్సిటీల ర్యాంకులపై గవర్నర్ నజీర్ అసంతృప్తి...

**పనితీరు మెరుగుపర్చాలని వీసీలకు సూచన**

**ఎన్‌ఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఏపీ వర్సిటీల పనితీరు మెరుగుపడాలన్న గవర్నర్**

**టాప్ 100లో కేవలం రెండు విశ్వవిద్యాలయాలు మాత్రమే ఉండటంపై ఆందోళన**

**విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు రేత్తించేలా బోధన ఉండాలని సూచన**

**రాష్ట్రంలో అక్షరాస్యత తక్కువగా ఉండటంపై దృష్టి సారించాలని పిలుపు**




**జనవరి: 5ప్రజావినికిడి,**
జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాల పనితీరును తెలిపే ఎన్‌ఐఆర్‌ఎఫ్ (ఎన్‌ఐఆర్‌ఎఫ్) ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉందని, ఈ పరిస్థితిని మెరుగుపరిచేందుకు వైస్ ఛాన్సలర్లు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. 2025 ర్యాంకింగ్స్ ప్రకారం రాష్ట్రంలోని 25 ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో కేవలం ఆంధ్ర విశ్వవిద్యాలయం మాత్రమే టాప్-50లో, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం టాప్-100లో స్థానం సంపాదించాయని, ఇది ఆందోళన కలిగించే విషయమన్నారు. విజయవాడలోని నోవాటెల్ హెూటల్‌లో పబ్లిక్ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు.ఈ సందర్భంగా గవర్నర్ నజీర్ మాట్లాడుతూ.. cమన విశ్వవిద్యాలయాలు విద్యా పరిపక్వతలో వివిధ దశల్లో ఉన్నాయి. ఈ ర్యాంకులు మన పనితీరును సమీక్షించుకుని, టాప్-100లో చోటు దక్కించుకోవడానికి ప్రయత్నించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయిc అని అన్నారు. విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన, నైతిక విలువలను పెంపొందించే వాతావరణాన్ని సృష్టించాలని, నాణ్యతను బయటి అవసరంగా కాకుండా సంస్థ అంతర్గత సంస్కృతిగా మార్చుకోవాలని సూచించారు.
స్వామి వివేకానంద చెప్పినట్లుగా విద్య అంటే మెదడులో సమాచారం నింపడం కాదని, మనసును సరైన మార్గంలో తీర్చిదిద్దడమని గుర్తుచేశారు. పాఠాలను కంఠస్థం చేయించే పద్ధతికి స్వస్తి పలికి, విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించేలా బోధన ఉండాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలో ఉన్నత విద్య స్థూల ప్రవేశాల నిష్పత్తి (జీఈఆర్) 36.5గా ఉండి, జాతీయ సగటు (28.4) కన్నా మెరుగ్గా ఉండటం ప్రశంసనీయమని గవర్నర్ అన్నారు. అయితే, జాతీయ గణాంకాల నివేదిక ప్రకారం రాష్ట్ర అక్షరాస్యత శాతం జాతీయ సగటు కంటే తక్కువగా ఉందని, ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు, తొలి తరం అభ్యర్థుల అవసరాలపై విశ్వవిద్యాలయాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.cడాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పినట్లుగా, విద్య అంతిమ లక్ష్యం నైపుణ్యం, నిపుణత కలిగిన మంచి మనుషులను తయారు చేయడమే. విశ్వవిద్యాలయాలు కేవలం బోధనా కేంద్రాలుగా కాకుండా, విజ్ఞానాన్ని సృష్టించే ఇంజిన్లుగా మారాలి. పరిశోధనలను ప్రోత్సహించడం ద్వారానే ఇది సాధ్యమవుతుందిc అని గవర్నర్ పేర్కొన్నారు. పారదర్శకమైన నిర్ణయాలు, జవాబుదారీతనంతో విశ్వవిద్యాలయాల విశ్వసనీయతను కాపాడాలని వీసీలకు దిశానిర్దేశం చేశారు. cఆదర్శ ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు వంతెనలుగా నిలిచి, భవిష్యత్తులో వారు సొంతంగా వంతెనలు నిర్మించుకునేలా ప్రోత్సహిస్తారుc అన్న నికోస్ కజాంత్జాకిస్ మాటలను గవర్నర్ ఈ సందర్భంగా ఉటంకించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు మానవ వనరుల బలోపేతంపై ఆధారపడి ఉందని, ఈ లక్ష్య సాధనలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు.

# బంగ్లా ఘటనలతో క్రికెట్‌కు ముడిపెట్టవద్దు

## అలా అయినే హసీనాను వెనక్కి పంపండి

## ఎంఐఎం అధినేత ఓవైసీ డిమాండ్



హైదరాబాద్,**జనవరి: 5ప్రజావినికిడి,**
బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు జరుగుతున్న నేపథ్యంలో బీసీసీఐ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్ నుంచి ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను రిలీవ్ చేయాలని దాని సహ యజమాని బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్‌కు ఆదేశాలు జారీ చేసింది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయాన్ని కొంతమంది రాజకీయ నాయకులు తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ రాజకీయాలను, క్రీడలను కలపొద్దని హితవు పలికారు. ఇప్పుడు ఎమ్ఐఎమ్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ.. రెహ్మాన్‌కు మద్దతుగా నిలిచారు. అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. 'పహల్గామ్ దాడి తర్వాత మనం పాకిస్థాన్‌తో ఏషియా కప్ క్రికెట్ ఆడాము. మీరు బంగ్లాదేశ్ పేసర్‌ను వెనక్కు పంపించేశారు. ఓ బంగ్లాదేశీ మహిళ ఇండియాలో నివసిస్తోంది. ఆమెను కూడా వెనక్కు పంపండి. ఎందుకు ఆమెను ఇండియాలోనే నిలిపి వేశారు? బంగ్లాదేశ్‌లో స్థిరత్వం ఇండియాకు ముఖ్యం. చైనా, పాకిస్థాన్ బంగ్లాదేశ్‌లో యాక్టీవ్‌గా ఉన్నాయి. మనం దాని గురించి కూడా బాగా ఆలోచించాలి' అని అన్నారు. కాగా, బంగ్లాదేశ్‌లో
2024 జులై, ఆగస్టు నెలల్లో జరిగిన మారణహోమానికి కారణం అప్పటి ప్రధాని షేక్ హసీనానేనంటూ ఆమెను ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్-1 దోషిగా తేల్చింది. హసీనాకు మరణ శిక్ష విధించింది. హసీనాకు మరణ శిక్ష వేయడాన్ని ఆమె కుటుంబసభ్యులు తీవ్రంగా తప్పుబట్టారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఇంతకు తెగించారని మండిపడ్డారు. తన తల్లి ఇండియాలో క్షేమంగా ఉంటుందని ఆమె కుమారుడు సజీబ్ వాజెద్ జోయ్ స్పష్టం చేశాడు.

# గ్యాస్ లీక్ ఘటనపై చంద్రబాబు ఆరా

## తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశం



అమరావతి,**జనవరి: 5ప్రజావినికిడి,**
అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ విషయంపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని.. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్లు సీఎంకు మంత్రులు వివరించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంటలను వెంటనే అదుపులోకి తెచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కాగా.. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్ అవడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేశ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పరిస్థితిపై అధికారులతో కలిసి సమీక్ష జరిపారు. భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. అలాగే సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ మహేశ్ కుమార్ ఆదేశించారు.

# గవర్నర్ నజీర్‌కు లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు



అమరావతి**జనవరి: 5ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంచి ఆరోగ్యం ఆరోగ్యంతో మరింత కాలం జీవించాలన్నారు. దేశానికి మరిన్నీ ఏళ్ల పాటు సేవా చేయాలన్నారు. గవర్నర్ జస్టిస్ నజీర్ మరింత కాలం ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. రాజ్యాంగంపై లోతైన అవగాహన, జ్యూడిషియరీలో విశేష అనుభవం ఆయనకు ఉందన్నారు. గవర్నర్ గారి స్థిరమైన నాయకత్వంలో రాష్ట్రంలో సాధికారతతోపాటు ప్రజాస్వామిక సంస్థలు బలోపేతం అవుతాయని మంత్రి నారా లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా గవర్నర్‌కు లోకేశ్ జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలకు ఆర్థిక భరోసా ఇస్తున్నాం

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేసిన మంత్రి కందుల



భీమవరం,**జనవరి: 5ప్రజావినికిడి,** ప్రజారోగ్యానికి ఆర్థిక భరోసానిచ్చి, ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. ఆరోగ్యకోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు. సోమవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో అనారోగ్యం బారిన పడిన 61 మంది బాధితులకు రూ.44,80,458 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా 57 మందికి రూ.31,80,458 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, రూ.3 లక్షల చొప్పున ముగ్గురికి రూ.9 లక్షల ఆర్థిక సాయం, అదే విధంగా రూ. 4 లక్షల విలువైన ఎల్‌వోసీ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ.. సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరమన్నారు. ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో ఇంతవరకు సీఎం సహాయ నిధి కింద 556 మందికి రూ.4 ,09,17,825 లబ్ది చేకూర్చామని వెల్లడించారు. పేదరికం, అనారోగ్యం ఉంటే మనిషి బలహీనపడతాడని, ఇలాంటి సందర్భంలో వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అందించిన డబ్బును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా ఇబ్బందులుండి వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్నవారికి ప్రభుత్వం తోడుంటుందని భరోసా నిచ్చారు.

# మ్యాచ్‌లను తరలిస్తే ఎవరికి నష్టం

భారత్ వేదికగా జరిగే టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లను శ్రీలంకలో నిర్వహించాలని బంగ్లాదేశ్ కోరుతోంది. ముస్తఫిజుర్ రెహ్మాన్‌ను ఐపీఎల్ నుంచి రిలీజ్ చేయడంతో బంగ్లా క్రికెట్ బోర్డు గుర్రుగా ఉంది. ఇప్పటికే ఐపీఎల్ ప్రసారాలను బంగ్లాదేశ్‌లో బ్యాన్ విధించింది. భద్రతా కారణాల దృష్ట్యా తమ జట్టును భారత్‌కు పంపించేందుకు నిరాకరిస్తోంది. ఇప్పటికే పాకిస్థాన్ మ్యాచ్‌లు ఇప్పటికే శ్రీలంకలో నిర్వహించనున్న విషయం తెలిసిందే. తాజాగా బంగ్లాదేశ్ తమ మ్యాచ్‌లు భారత్ వెలుపల నిర్వహించాలని ర్విస్ట్ చేసింది. అయితే ఈ విషయంపై ఐసీసీ సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. ఒకవేళ బంగ్లాదేశ్ మ్యాచ్‌లు భారత్‌లో నిర్వహించకపోతే.. బీసీసీఐకి ఏమైనా నష్టాలు ఎదురవుతాయా.. లేదా ఐసీసీ నష్టాన్ని భరిస్తుందా.. టీ20 ప్రపంచ కప్ ఈవెంట్ ఐసీసీ నిర్వహించే ఈవెంట్. ఈ ఈవెంట్‌కు సంబంధించి టికెట్, స్పాన్సర్‌షిప్, ప్రసార ఆదాయం నేరుగా బీసీసీఐకి అందదు. ఐసీసీకి సంబంధించిన ఆదాయాన్ని మొత్తాన్ని బిజినెస్ కార్పొరేషన్ ఈవెంట్ నిర్వహిస్తుంది. టీ20 ప్రపంచకప్‌ను బీసీసీఐ నిర్వహించడానికి మాత్రమే పరిమితం. టీ20 ప్రపంచ కప్ నుంచి బీసీసీకి ఆదాయం మ్యాచ్-రోజుల మిగులు, ఇతర స్పాన్సర్‌షిప్‌ల నుంచి వస్తుంది. బంగ్లాదేశ్ మ్యాచ్‌లను భారత్ నుంచి తరలిస్తే.. దీజజ× ఆదాయంపై మరీ గణనీయంగా ప్రభావం చూపదు. బీసీసీఐ నష్టాలను చవిచూస్తి.. అవి మ్యాచ్-రోజు ఆర్థిక వ్యవస్థకే పరిమితం అయ్యే అవకాశం ఉంది. టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి.. ఆటగాళ్లు, కోచింగ్, ఇతర సహాయక సిబ్బంది, ఇతర అధికారులకు వసతి, విమాన బుకింగ్‌లు ఇప్పటికే పూర్తయ్యాయి. బంగ్లాదేశ్ మ్యాచ్‌లు ప్రస్తుతం కోల్‌కతా, ముంబైలలో ఆడటానికి షెడ్యూల్ అయ్యాయి. బంగ్లాదేశ్ మ్యాచ్‌లు మారితే.. ఆటగాళ్లు, ఇతర సిబ్బందికి హెూటల్ బుకింగ్‌లు, విమాన ప్రయాణ ఖర్చులను ఐసీసీ భరిస్తుంది. బంగ్లా మ్యాచ్‌లను తరలిస్తే.. ఆ టీమ్‌తో పోటీ పడే ఇతర జట్ల ఆటగాళ్లను కూడా వేర్వేరు వేదికల్లో హెూటల్స్, విమానా టికెట్స్ బుక్ చేయాల్సి ఉంటుంది. దీంతో మ్యాచ్‌లను భారత్ నుంచి తరలిస్తే.. బీసీసీఐ కంటే.. ఐసీసీకే ఎక్కువ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ప్రపంచ కప్‌లో ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం.. బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, ఇటలీ, నేపాల్, వెస్టిండీస్ జట్లు గ్రూప్ జిలో ఉన్నాయి. బంగ్లాదేశ్ తన మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 7న వెస్టిండీస్‌తో తలపడనుంది.




# భారత్, బంగ్లాదేశ్ మధ్య ముదురుతున్న వివాదం

బంగ్లాదేశ్ మ్యాచులను శ్రీలంకలో నిర్వహించాలని ఐసీసీకి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు విజ్ఞప్తి చేసింది. టోర్నీకి నెలరోజులు మాత్రమే సమయం ఉండటంతో బంగ్లాదేశ్ మ్యాచులను తరలించడం అంతా ఈజీ కాదన్నది నిర్వాహకులు చెబుతున్నారు. ఇంత తక్కువ సమయంలో మ్యాచులను తరలించడం అసాధ్యమని ఐసీసీ అధికారి కూడా తెలిపారు. ఎవరో కోరారని మ్యాచులను తరలిస్తే, మిగతా దేశాల టీముల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ తో ఆడబోయే దేశాల ప్లేయర్లకు ఇప్పటికే విమాన టికెట్లు, హెూటళ్లు బుక్ అయ్యాయని ఐసీసీ అధికారి తెలిపారు. భారత్,పాకిస్థాన్ మ్యాచులను మాత్రం శ్రీలంకలో ఆడనించనున్నారు. ఇటీవల బీసీసీఐ ఆదేశాల మేరకు బంగ్లాదేశ్ బౌలర్ ముస్తిఫిజర్ రెహ్మాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నుంచి విడుదల చేసింది. ఇరు దేశాల మధ్య నడుస్తున్న వివాదం కారణంగా ముస్తాఫిజర్ రెహ్మాన్ ఐపీఎల్ ఆడితే భద్రతా సమస్యలు వచ్చే అవకాశం ఉందని బీసీసీఐ భావించినట్లు తెలుస్తోంది. ఆ కారణంగానే ముస్తాఫిజర్ రెహ్మాన్‌ను జట్టునుండి తీసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ముస్తాఫిజర్ రెహ్మాన్‌ను తీసివేయంతో ఆదేశ క్రికెట్ బోర్డు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక్క ప్లేయర్ ఆడితేనే సమస్యలు వస్తే, బంగ్లాదేశ్ క్రికెట్ టీమ్ భారత్‌లో ఆడితే ప్లేయర్లకు ఎలా భద్రత కల్పిస్తారని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రశ్నిస్తోంది. ఐపీఎల్ వేలానికి ముస్తాఫిజర్‌ను అందుబాటులో ఉంచాలని బీసీసీఐ బంగ్లా క్రికెట్ బోర్డును కోరిందని... ప్రస్తుతం అతన్ని కేకేఆర్ నుంచి ఎందుకు తీసివేశారో సమాధానం చెప్పాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధికారి డిమాండ్ చేస్తున్నారు. ఈ కారణాలతో ఐపీఎల్ మ్యాచులను బంగ్లాదేశ్ ప్రసారం కానివ్వమని బంగ్లాదేవ్ ప్రభుత్వ సలహాదారు అసిఫ్ నజ్రుల్ ప్రసారాల మంత్రిత్వ శాఖను కోరినట్లు తెలిపారు. బంగ్లాదేశ్ క్రికెట్ ఆటగాళ్లకు అవమానం కలిగిస్తే ఎట్టి పరిస్తితుల్లోనూ సహించబోమని తెలిపారు.

# టెన్నిస్ అసోసియేషన్ నుంచి వైదొలిగిన జకోవిచ్



సెర్బియన్ టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తాను ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ నుంచి వైదొలుగుతున్నట్లు తాజాగా ప్రకటించాడు. అయితే ఈ అసోసియేషన్‌ను నొవాక్ ఆరేళ్ల కిందట వాసెక్ పోస్పిసిల్‌తో కలిసి స్థాపించాడు. టెన్నిస్ ప్లేయర్లకు_రీర్ పరంగా మద్దతుగా నిలుస్తూ, సహాయం చేయాలన్న ఉద్దేశంతో ఇది స్థాపించారు. అయితే ఇప్పుడు అసోషియేషన్‌లో పారదర్శకత లోపించిందని సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. అందుకే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపాడు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ షేర్ చేశాడు. ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్ల అసోసియేషన్ నుంచి పూర్తిగా తప్పుకోవాలని అనుకుంటున్నాను. చాలా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నా. టెన్నిస్ ప్లేయర్లకు మద్దతు, ఇండిపెండెంట్ వాయిస్ ఇచ్చేందుకు వాసెక్‌తో కలిసి నేను ఈ ఆర్గనైజేషన్ స్థాపించినందుకు గర్విస్తున్నా. కానీ, అసోసియేషన్‌లో పారదర్శకత లోపించింది. ప్రస్తుతం సంస్థ నడుస్తున్న విధానాలతో నేను ఇకపై ఏకీభవించలేనని అర్థమైపోయింది॰ అని జకోవిచ్ పోస్ట్‌లో రాసుకొచ్చాడు. అలాగే ఇకపై తన పూర్తి దృష్టంతా టెన్నిస్_రీర్, కుటుంబంపైనే ఉంటుందని చెప్పుకొచ్చాడు. ॰ఇకపై నా ఫోకస్ మొత్తం టెన్నిస్_రీర్, నా కుటుంబం, నా విలువలను ప్రతిబింబించే క్రీడలకు నా వంతు సహకారం అందిస్తాను. ఇందులో కొనసాగుతున్న క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. కానీ ఈ అసోసియేషన్‌తో నా ప్రయాణం మాత్రం ఇక్కడితో ముగిసింది॰ అని జకోవిచ్ పేర్కొన్నాడు. తన తోటి ఆటగాడు వాసెక్ పోస్పిసిల్‌తో కలిసి జకోవిచ్ 2019లో ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్‌ను స్థాపించారు. ప్రొఫెషనల్ టెన్నిస్‌ను నిర్వహిస్తున్న తీరుపై ఆటగాళ్లలో అసంతృప్తి పెరగడంతో దీనికి స్థాపించారు. ఈ ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ అనేది పురుష, మహిళా టెన్నిస్ ఆటగాళ్ల సంఘం. ఈ సంస్థ క్రీడా పాలక సంస్థలతో సంబంధం లేకుండా ఆటగాళ్లకు స్వేచ్ఛనివ్వడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో ఉమెన్స్ టెన్నిస్ అసోసియేషన్, ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ , ఇంటర్నేషనల్ టెన్నిస్ ఇంటిగ్రిటీ ఏజెన్సీ ఉన్నాయి. ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్‌ను ప్రారంభానికి ముందు, ఆటగాళ్లు ప్లేయర్ కౌన్సిల్ ద్వారా ప్రాతినిధ్యం వహించేవారు.

# సౌతాఫ్రికాలో వైభవ్ సూర్యవంశీ రచ్చ



సౌతాఫ్రికా గడ్డపై భారత అండర్-19_ప్టెన్ వైభవ్ సూర్యవంశీ పరుగుల సునామీ సృష్టించాడు. కేవలం 14 ఏళ్ల వయసులోనే తన అద్భుత బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను తనవైపు తిప్పుకున్న ఈ కుర్రాడు, తాజాగా ప్రోటీస్ బౌలర్లను వణికించాడు. బెనోనీలో జరిగిన రెండో వన్డేలో కేవలం 24 బంతుల్లోనే 68 పరుగులు చేసి టీమిండియాకు భారీ ఆరంభాన్ని ఇచ్చాడు. సౌతాఫ్రికా నిర్దేశించిన 246 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు_ప్టెన్ వైభవ్ సూర్యవంశీ కళ్లు చెదిరే ఆరంభాన్ని ఇచ్చాడు. ఆరంభం నుంచే సిక్సర్లతో విరుచుకుపడ్డ వైభవ్, మైదానం నలుమూలలా బంతుల్ని తరలించాడు. ఈ క్రమంలో కేవలం 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని రిషబ్ పంత్ పేరిట ఉన్న భారత రికార్డును తిరగరాశాడు. మొత్తం 24 బంతుల్లో 10 సిక్సర్లు, ఒక ఫోర్‌తో 68 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. అంటే అతను చేసిన మొత్తం పరుగుల్లో 64 పరుగులు కేవలం బౌండరీల (10 సిక్సర్లు ం 1 ఫోర్) ద్వారానే రావడం విశేషం. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా అండర్-19 జట్టును భారత బౌలర్లు కట్టడి చేశారు. జేసన్ రౌల్స్ (114) సెంచరీతో పోరాడినప్పటికీ, మిగిలిన బ్యాటర్లు విఫలమయ్యారు. భారత స్పిన్నర్ కిషన్ సింగ్ 8.3 ఓవర్లలో 46 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని దెబ్బతీశాడు. దీంతో సౌతాఫ్రికా 245 పరుగులకే ఆలౌట్ అయింది. ఆర్ఎస్ అంబరీష్ రెండు వికెట్లు తీయగా, దీపేష్, కనిష్క్, ఖిలన్ పటేల్ తలో వికెట్ పడగొట్టారు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటికే ఆస్ట్రేలియా అండర్-19 జట్టుపై అత్యంత వేగవంతమైన సెంచరీ చేసి రికార్డు నెలకొల్పాడు. ఇప్పుడు సౌతాఫ్రికాలోనూ అదే ఫామ్‌ను కొనసాగిస్తూ జూనియర్ క్రికెట్‌లో తిరుగులేని శక్తిగా ఎదుగుతున్నాడు. వైభవ్ ఇచ్చిన మెరుపు ఆరంభంతో భారత్ విజయం దిశగా దూసుకెళ్తోంది. కేవలం 11 ఓవర్లలోనే టీమిండియా 100 పరుగుల మార్కును దాటేసిందంటే వైభవ్ విధ్వంసం ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు.

# నా ఫొటోలను మార్ఫింగ్ చేయవద్దు

**● భారత మహిళా క్రికెటర్ ప్రతీకా రావల్**




దయచేసి తన ఫొటోలను మార్ఫింగ్, ఎడిట్ చేయవద్దని ఎక్స్ ఏఐ ప్లాట్‌ఫామ్ గ్రోక్‌ను భారత మహిళా క్రికెటర్ ప్రతీకా రావల్ కోరింది. ఇటీవల ఎక్స్‌వేదికగా ఫొటోలను ఎడిట్ చేయడం, మార్ఫ్ చేయడం ట్రెండింగ్‌గా మారిన సంగతి తెలిసిందే. కొన్ని ఫొటోల నుంచి వ్యక్తులను తీసేయడం, డ్రెస్ కలర్స్‌ను మార్చడం వంటి పనులను నెటిజన్లు గ్రోక్ సాయంతో చేశారు. గత కొన్నిరోజులుగా ఎక్స్‌లో ఇది బాగా ట్రెండ్ అవుతుంది. ఈ క్రమంలోనే తన ఫొటోలను మార్ఫింగ్, ఎడిట్ చేయవద్దని, ఇతర యూజర్లు అడిగినా నిరాకరించాలని గ్రోక్‌ను ఎక్స్ వేదికగా ప్రతీకా రావల్ విజ్ఞప్తి చేసింది. ఆమె అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన గ్రోక్.. వ్యక్తిగత గోప్యతను కాపాడుతామని మాట ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్‌లు నెట్టింట వైరల్‌గా మారాయి. ॰హే ఏఐ్రతీశీన, గతంలో నేను పోస్ట్ చేసినవి, భవిష్యత్తులో నేను పోస్ట్ చేయబోయే నా ఫొటోలను తీసుకోవడానికి.. మార్ఫింగ్, ఎడిట్ చేయడానికి నేను మీకు అనుమతి ఇవ్వడం లేదు. ఒకవేళ ఎవరైనా నా ఫొటోలను ఏదైనా విధంగా ఎడిట్ చేయమని కోరితే, దయచేసి ఆ అభ్యర్థనను తిరస్కరించండి. ధన్యవాదాలు.॰అని ప్రతీకా రావల్ ట్వీట్ చేసింది. ఈ ట్వీట్‌కు గ్రోక్ స్పందించింది. ॰అర్థమైంది ప్రతీకా. నేను మీ వ్యక్తిగత గోప్యతను గౌరవిస్తాను. అనుమతి లేకుండా మీ ఫొటోలను ఉపయోగించడం, మార్ఫ్, ఎడిట్ చేయడం చేయను. అటువంటి అభ్యర్థనలు ఏవైనా వస్తే వాటిని తిరస్కరిస్తాను. నాకు తెలియజేసినందుకు ధన్యవాదాలు.॰అని బదులిచ్చింది. అయితే ఈ ఎక్స్ ఖాతా నిజంగానే ప్రతికాకు సంబంధించినదా కాదా అనేదానిపై స్పష్టమైన సమాచారం లేదు. బ్లూ టిక్, ప్రతికా రావల్ ఫొటోలు ఉన్నప్పటికీ.. ఈ మధ్య ఫేక్ అకౌంట్స్‌కు కూడా డబ్బులు తీసుకొని ఎక్స్ బ్లూ టిక్స్ ఇస్తుండటంతో గందరగోళం నెలకొంది. ప్రతీకా ట్వీట్.. ఏఐ సాధానాలతో చేస్తున్న ఫొటో మార్ఫింగ్‌లపై పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. భారత మహిళల వన్డే ప్రపంచకప్ విజయంలో ప్రతీకా రావల్ కీలక పాత్ర పోషించింది. గాయంతో సెమీఫైనల్‌తో పాటు ఫైనల్‌కు దూరమైన ఆమె.. 6 ఇన్నింగ్స్‌ల్లో 51.33 సగటుతో 308 పరుగులు చేసింది. న్యూజిలాండ్‌పై శతకం సాధించడంతో పాటు ఆస్ట్రేలియా 75 పరుగులతో సత్తా చా టింది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆమె చీల మండ, మొకాలి గాయాలకు గురైంది. ప్రస్తుతం ఆ గాయాల నుంచి కోలుకుంటుంది. భారత్ తరఫున 23 వన్డేలు ఆడిన ప్రతికా 50.45 సగటుతో 1,110 పరుగులు చేసింది.

# జనవరి 9 నుంచి మహిళా ప్రీమియర్ లీగ్ ప్రారంభం




## 5 జట్ల మధ్య జరగనున్న 22 మ్యాచ్‌లు

## ఆన్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో టికెట్లు

మహిళా ప్రీమియర్ లీగ్ నాల్గో ఎడిషన్ జనవరి 9 నుంచి ఫిబ్రవరి 5 వరకు జరుగుతుంది. 5 జట్ల మధ్య మొత్తం 22 మ్యాచ్‌లు నవీ ముంబైలోని పాటిల్ స్టేడియం, వడోదరలోని బరోడా క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతాయి. మ్యాచ్ టిక్కెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి, ధర కేవలం 100 రూపాయల నుంచి ప్రారంభమవుతుంది. మహిళా ప్రీమియర్ లీగ్ 2026 షెడ్యూల్ నవంబర్ 29న విడుదలైంది. మొదటి మ్యాచ్ జనవరి 9న డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య నవీ ముంబైలో జరుగుతుంది. ఆ తర్వాత జనవరి 10న డబుల్ హెడర్ ఉంది. మొదటి మ్యాచ్ యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య, రెండో మ్యాచ్ ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరుగుతుంది. అన్ని మ్యాచ్‌ల టిక్కెట్లు 100 రూపాయల నుంచి ప్రారంభమవుతాయి. మహిళా ప్రీమియర్ లీగ్ అధికారిక వెబ్‌సైట్ లేదా డిస్ట్రిక్ట్ బై జోమాటో వెబ్‌సైట్ , యాప్‌లో టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు.వార్త రాసే సమయానికి, కేవలం 100 రూపాయల ధర గల టిక్కెట్లు మాత్రమే ఆన్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. ముందుగా మహిళా ప్రీమియర్ లీగ్ వెబ్‌సైట్ లేదా డిస్ట్రిక్ట్ బై జోమాటో వెబ్‌సైట్‌కి వెళ్లండి. మీకు టిక్కెట్ల విభాగం కనిపిస్తుంది, దానిపై క్లిక్ చేస్తే అన్ని మ్యాచ్‌ల జాబితా మీ ముందు వస్తుంది. ఫిబ్రవరి 1 వరకు డబుల్ రౌండ్ రాబిన్ మ్యాచ్‌లు జరుగుతాయి, అన్ని మ్యాచ్‌ల 100 రూపాయల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. జనవరి 9న జరిగే ప్రారంభ మ్యాచ్‌కు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న టిక్కెట్లు అమ్ముడయ్యాయి. ఈ మ్యాచ్ టిక్కెట్లు మళ్లీ అందుబాటులోకి వస్తాయి. ఉదాహరణకు, మీరు జనవరి 10న జరిగే డబుల్ హెడర్ మొదటి మ్యాచ్ టిక్కెట్ బుక్ చేయాలనుకుంటే, మీరు ఆ మ్యాచ్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక




# స్విమ్మింగ్ షూట్ కోసం నీళ్లలోనే ఉండిపోయా

## రాజాసాబ్ సినిమాపై మాళవికా మోహనన్



సినీ ప్రియులకు పెద్ద పండగ సంక్రాంతి ఈ యేడాది 'ది రాజాసాబ్'తో మొదలుకానుంది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల కానుంది. ఇప్పటికే పాటలు, ప్రచార చిత్రాలు ఆసక్తిని రెట్టింపు చేయగా తాజాగా మాళవికా మోహనన్ కొన్ని విషయాలు పంచుకున్నారు. 'నటీనటుల మధ్య సన్నివేశాలు బాగా రావాలంటే కెమిస్ట్రీ ముఖ్యం. ఈ చిత్రంలో ప్రభాస్‌కు, నాకు మధ్య చాలా సన్నివేశాలు ఉన్నాయి. ఇందులో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర. నా సోలో సీన్ ఒకదాన్ని మూడు రోజులు పెద్ద స్విమ్మింగ్‌పూల్‌లో షూట్ చేశారు. ఆ మూడు రోజులు దాదాపు రోజుకు 10 గంటలు నీళ్లలోనే ఉండాల్సి వచ్చింది. నామీద మొసలి దాడి చేస్తున్నట్లు నటించాల్సిన సీన్. ఒకవైపు చలికి చర్మం మొత్తం మొద్దుబారిపోతున్న ఫీలింగ్ కలిగేది. అదే సమయంలో మొసలి దాడి చేస్తున్నట్లు ఎక్స్‌ప్రెషన్స్ పెట్టాలన్నారు. ఆ నీళ్లు కూడా దారుణంగా ఉన్నాయి. అందరూ అందులోకి దిగి షూట్ చేస్తున్నారు. పెయింట్, కెమికల్స్, వాడిపారేసిన వస్తువులు అన్నీ అందులో ఉన్నాయి. ఆ నీటిలోనే 3 రోజులు షూట్ చేశాం. అదొక వింత అనుభవం' అని మాళవికా మోహనన్ అన్నారు. ఇకపోతే హారర్ ఫాంటసీ కామెడీ చిత్రంగా 'రాజాసాబ్' రానుంది. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకూ ఇలాంటి కథ రాలేదని దర్శకుడు మారుతి తెలిపారు. 15 ఏళ్ల తర్వాత ఆడియన్స్ వింటేజ్ ప్రభాస్‌ను చూస్తారని చెప్పారు. ఇందులో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కనిపించనున్నారు. సంజయ్‌దత్, బొమన్ ఇరాని, జరీనా వహబ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.






# జన నాయగన్... భగవంత్ కేసరికి కాపీయా?

విజయ్కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'జన నాయగన్' తెలుగులో జన నాయకుడు సంక్రాంతి కానుకగా జనవరి 9న తమిళ, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇప్పుడు దీని విడుదలకు ముందు బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఓటీటీలో ట్రెండింగ్‌లో టాప్ వన్‌లోకి వచ్చింది. 'జన నాయగన్' బాలకృష్ణ 'భగవంత్ కేసరి'కి రీమేక్ అంటూ ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై ఈ రెండు సినిమాల దర్శకులు స్పందించినప్పటికీ వీటికి చెక్ పడలేదు. మరికొన్ని రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఇప్పుడు అందరూ 'భగవంత్ కేసరి'ని చూసేస్తున్నారు. దీంతో అమెజాన్ ప్రైమ్‌లో ఉన్న ఆ చిత్రం రెండేళ్ల తర్వాత ఓటీటీలో ట్రెండింగ్‌లో టాప్1లోకి వచ్చేసింది. ఈ రీమేక్ వార్త ప్రచారం జరుగుతుండడంతో దర్శకుడు హెచ్.వినోద్ ఇటీవల స్పందించారు. 'నేను ఈ విషయాన్ని ధ్రువీకరించను. అలాగే కొట్టిపారేయను. ఇంతకుముందు కూడా మీకు ఈ విషయం చెప్పాను. ఇది దళపతి మూవీ. ఇది రీమేకా..? ఏదైనా చిత్రం నుంచి స్ఫూర్తిపొంది తీశారా? అన్న విషయంపై ప్రేక్షకులు ఆందోళనపడాల్సిన అవసరం లేదు' అని అన్నారు. అలాగే 'భగవంత్ కేసరి' తెరకెక్కించిన అనిల్ రావిపూడి కూడా ఈ ప్రచారంపై మాట్లాడారు. 'విజయ్‌ను నేను రెండు, మూడుసార్లు కలిశాను. మేము చాలా విషయాలు మాట్లాడుకున్నాం. 'జన నాయకుడు' కథ ఏంటనేది ఆ సినిమా విడుదలైన తర్వాతే మీకు అర్థమవుతుంది' అని చెప్పారు. ఇక విజయ్ చివరి సినిమా కావడంతో దీనిపై అందరిలో ఆసక్తి నెలకొంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా సిద్ధమవుతోన్న ఈ మూవీలో విజయ్ సరసన పూజాహెగ్డే కథానాయికగా కనిపించనున్నారు.




# ఎన్టీఆర్ లెవల్‌కు తగ్గట్లుగా ప్రశాంత్ నీల్ ప్లాన్



జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్ హీరోగా సినిమా చేస్తున్నాడు అనగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అందుకే ఈ మూవీకి సంబంధించిన చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లోనే వైరల్ అవుతోంది. ఈ సినిమాను పూర్తిగా ఇంటర్నేషనల్ లెవల్లో తెరకెక్కించాలని ప్రశాంత్ నీల్ గట్టిగా నిర్ణయించుకున్నారట. తన అభిమాన నటుడు అయిన ఎన్టీఆర్‌కు కెరీర్‌లో మరిచిపోలేని బ్లాక్‌బస్టర్ ఇవ్వాలనే లక్ష్యంతో ఆయన ఎక్కడా క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కావడం లేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. చిన్న చిన్న డిటైలింగ్ వరకు కూడా పర్ఫెక్షన్ కావాలనే ఆలోచనతో ప్రతి సీన్‌ను తెరకెక్కిస్తున్నారట. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న మైత్రి మూవీ మేకర్స్ సంస్థ కూడా దీనిని అత్యంత ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌గా తీసుకుంది. ఇటీవల నిర్మాత రవి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడం కూడా ఈ సినిమాపై క్రేజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పే ఉదాహరణగా మారింది. ఇటీవల హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో ఈ సినిమా కొత్త షెడ్యూల్ మొదలైంది. ఈ షెడ్యూల్‌లో ప్రధాన పాత్రల మధ్య కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. అంతేకాదు, ఎన్టీఆర్‌తో ఒక పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌ను కూడా ఈ షెడ్యూల్‌లోనే తెరకెక్కించనున్నట్లు సమాచారం. హైదరాబాద్ షెడ్యూల్ పూర్తయ్యాక ఎన్టీఆర్ మరోసారి విదేశాలకు వెళ్లనున్నారని తెలుస్తోంది. అక్కడ జరిగే షెడ్యూల్‌తో సినిమా టాకీ పార్ట్ దాదాపుగా పూర్తవుతుందని టాక్. గ్రాండ్ స్కేల్‌లో, భారీ యాక్షన్ ఎపిసోడ్‌లతో ఈ మూవీని ప్రేక్షకులకు ఓ విజువల్ ఫీస్ట్‌లా అందించేందుకు టీమ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇంటర్నేషనల్ లెవల్లో సెట్ అయ్యే కథకు ఈ టైటిల్ పర్ఫెక్ట్‌గా ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారట. అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది. ప్రశాంత్ నీల్ గత సినిమాల్లో హీరో ఎలివేషన్స్, మాస్ యాక్షన్‌కు పెద్ద పీట వేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాలో కేవలం హీరోయిజం మాత్రమే కాకుండా బలమైన ఎమోషన్స్‌కు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ నటనలోని ఎమోషనల్ డెప్త్‌ను కొత్త కోణంలో చూపించాలనే ప్రయత్నంలో ప్రశాంత్ నీల్ ఉన్నారు.

# పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ నుంచి ఆసక్తికర పోస్ట్...

## పవన్ కల్యాణ్ మార్షల్ ఆర్ట్స్ ప్రయాణంలో కొత్త దశ ప్రారంభం అంటూ ప్రకటన




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తన మార్షల్ ఆర్ట్స్ ప్రయాణంలో మరో కొత్త అ ద ్ ా య ు ా న ి ్ ప్రారంభించబోతున్నారా?... ఇప్పుడు సోషల్ మీడియాలో ఇదే హాట్ టాపిక్. ఆయన సొంత నిర్మాణ సంస్థ ఃపవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ః సోమవారం ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేసింది. 2026 జనవరి 7వ తేదీన ఈ కొత్త దశకు సంబంధించిన ప్రకటన వెలువడనుందని ఆ పోస్టర్ ద్వారా వెల్లడించారు. ఈ పోస్టర్‌లో జపాన్ జెండాను తలపించేలా ఎర్రటి సూర్యుడి నేపథ్యంలో ఒక ఃకటానాః (జపనీస్ కత్తి) నిలువుగా కనిపిస్తోంది. ငపవన్ కల్యాణ్ మార్షల్ ఆర్ట్స్ ప్రయాణంలో ఒక కొత్త దశင అనే ఆంగ్ల వాక్యంతో పాటు ః07-01-2026ః తేదీని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ డిజైన్ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తోంది.

పవన్ కల్యాణ్‌కు యుద్ధ విద్యలతో ప్రత్యేక అనుబంధం ఉన్న విషయం తెలిసిందే. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన ఆయన, తన తొలి చిత్రాలైన ఃతమ్ముడుః, ఃబద్రిః, ఃజానీః వంటి సినిమాల్లో మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలతో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నారు. చాలా సందర్భాల్లో ఆయన తన ఫైట్ సీన్లను స్వయంగా డిజైన్ చేసుకున్నారు.

కొత్తవారిని ప్రోత్సహించేందుకు స్థాపించిన పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ నుంచి చాలా కాలం తర్వాత ప్రకటన రావడంతో ఇది సినిమానా లేక మరేదైనా ప్రాజెక్టా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. యువత కోసం మార్షల్ ఆర్ట్స్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారని గతంలో వార్తలు వచ్చిన నేపథ్యంలో, బహుశా దానికి సంబంధించిన ప్రకటన కావచ్చని కొందరు అంచనా వేస్తున్నారు. అయితే ఈ ప్రకటన వెనుక అసలు విషయం ఏమిటో తెలియాలంటే జనవరి 7 వరకు వేచి చూడాల్సిందే.

# శర్వా సంక్రాంతి మూవీ.. సాలిడ్ డీల్ ఫిక్స్ ?



శర్వా సంక్రాంతి మూవీ.. సాలిడ్ డీల్ ఫిక్స్ అయిందా? టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్.. ఇప్పుడు నారీ నారీ నడుమ మురారి మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. కంప్లీట్ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమా.. సంక్రాంతికి కానుకగా థియేటర్స్ లో రిలీజ్ అవ్వనుంది. జనవరి 14వ తేదీన గ్రాండ్ గా విడుదల కానుంది.అయితే ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో మంచి అంచనాలు ఉన్నాయి. కచ్చితంగా కామెడీతో సినిమా క్లిక్ అవుతుందని అంతా ఆశిస్తున్నారు. ముఖ్యంగా శర్వానంద్ కు సంక్రాంతి పండుగ ఇప్పటికే రెండు సార్లు కలిసొచ్చింది. రన్ రాజా రన్, శతమానం భవతి సినిమాలు కూడా పొంగల్ కే వచ్చి మంచి హిట్స్ గా నిలిచాయి.దీంతో ఇప్పుడు నారీ నారీ నడుమ మురారికి కూడా సంక్రాంతి సెంటిమెంట్ రిపీట్ అవుతుందని అంతా అంచనా వేస్తున్నారు. అయితే రిలీజ్ కు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు మేకర్స్. అందులో భాగంగా సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ ను రీసెంట్ గా అమ్మేశారని వార్తలు వస్తున్నాయి. సాలిడ్ అమౌంట్ తో డీల్స్ ఫిక్స్ చేసుకున్నారని వినికిడి.

ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో.. శర్వానంద్ మూవీ డిజిటల్ రైట్స్ కు గాను రూ.17 కోట్లు చెల్లించిందని వినికిడి. ఆ తర్వాత శాటిలైట్ హక్కుల కోసం జీ తెలుగు రూ.3 కోట్లు చెల్లించిందని సమాచారం. ఆడియో రైట్స్ కు రూ.2.50 కోట్లు వచ్చాయని తెలుస్తోంది. దీంతో నాన్ థియేట్రికల్ రైట్స్ ద్వారా మేకర్స్ రూ.22.5 కోట్లు అందుకున్నారట. అయితే నారీ నారీ నడుమ మురారి మూవీకి పాజిటివ్ టాక్ వస్తే.. బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురుస్తుంది. సంక్రాంతి సీజన్ కాబట్టి.. సినిమా క్లిక్ అయితే మంచి లాభాలు అందుకోనున్నారు మేకర్స్. ఎందుకంటే టాక్ తో సంబంధం లేకుండా పొంగల్ సీజన్ లో వసూళ్లు వస్తాయి. అలాంటిది సినిమా హిట్ అయితే ఇంకా చెప్పనక్కర్లేదు.ఇక సినిమా విషయానికొస్తే.. రామ్

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613